# కాకి మరియు స్నేహితులు

అనగనగా ఒక అడవిలో చిలుక మరియు నెమలి ఉండేవి. అవి మంచి స్నేహితులుగా ఉండేవి. అక్కడే ఒక కాకి కూడా ఉండేది. కానీ చిలుక మరియు నెమలి ఆ కాకిని ఇష్ట పడేవి కాదు.ఆ కాకితో అవి మాట్లాడేవి కాదు.

ఒక రోజు చిలుకకు బాగా జ్వరం వచ్చింది. కాకి,చిలుకకు కొన్ని పండ్లు తెచ్చి ఇచ్చింది. కానీ  చిలుక ఆ పండ్లను తినలేదు. కాకి చాలా బాధపడింది.

ఒక రాత్రి ఒక పెద్ద అడవి పిల్లి, చిలుక ఉండే చెట్టును ఎక్కసాగింది. కాకి, ఆ పిల్లిని చూసి గట్టిగా అరచింది. ఆ అరుపులను విన్న చిలుక నిద్ర లేచి, అక్కడి నుండి ఎగిరిపోయింది.

ఒక సాయంత్రం నెమలి నృత్యం చేస్తూ ఉండగా, ఒక తోడేలు దానిని పట్టుకోవాలని చూస్తుంది. తోడేలును గమనించిన కాకి వెంటనే దానిపై దాడి చేసి పొడిచింది. ఆ తోడేలు అక్కడి నుండి పారిపోయింది.

మరుసటిరోజు చిలుక మరియు నెమలి, కాకి దగ్గరికి వెళ్లి కృతజ్ఞతలు తెలిపి, కాకిని తమ మిత్రునిగా అంగీకరించాయి. కాకికి ఎంతో సంతోషం కలిగింది.

ms badi.com

LIVEWORKSHEETS